నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
ఆదివారం | 05 జనవరి 2025 పేజీలు 8

### విద్యార్థినులు నైపుణ్యంతో
# మెళకువలు అందిపుచ్చుకోవాలి

- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం
- న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే దాదాపు 1.5లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### విద్యార్థులు అన్ని రంగాల్లో
# ప్రతిభ కనబరచాలి

- జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్న భోజనం
- ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్


భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం


కార్యక్రమంలో పాల్గొన్న సీఎస్ కె.విజయనాంద్ ,కలెక్టర్,జెసీలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేశం, రాష్ట్ర గర్వించే విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. శనివారం నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ పథకాన్ని ప్రభుత్వ పాఠశాల్లో అమలు చేసేదన్నారు. ఇప్పటి నుంచి ఇంటర్మీడియట విద్యార్థులకు కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలవుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరలలో రూ.28 కోట్లను, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.86 కోట్లను ఈ పథకం అమలుకోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు.ప్రభుత్వ కళాశాలలో చదువుకునే మిగతా 2లో

# బీజేపీ అధ్యక్ష బరిలో వీరే..!

- కర్నూలు జిల్లా కమలం పార్టీ అధ్యక్ష బరిలో 11 మంది
- ఫాండి అందజేత
- అధ్యక్ష పదవికి పోటాపోటీ


పోలంకి రామస్వామి , కునిగిరి నీలకంఠ నగరూరు రాఘవేంద్ర అంబిలి కాశీవిశ్వనాథ్


అక్కంతోట రామక్రిష్ణ విట్ట రమేష్ మీసాల ప్రేమ్‌కుమార్

నూతన సంవత్సరంలో భారతీయ జనతా పార్టీలో పూర్తిస్థాయిలో సంస్థగత మార్పులు చోటు చేసుకోనున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షులతో పాటు జిల్లా ల వారీగా నూతన అధ్యక్షులను నియ మించేందుకు పార్టీ సన్నద్ధమ వుతోంది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కమలం పార్టీ అధ్యక్షుడి పదవికి తీవ్ర పోటీ నెలకొంది. సుమారు 10మంది బరిలో నిలిచారు. ఈ నెల 10వ తేదీలోపు నూతన జిల్లా అధ్యక్షుడు ఎవరు అన్నది స్పష్టం కానుం ది. కమలం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్ష పదవి ఎవరిని వరించనుందో అన్న కథనంపై సూర్య కథనం..

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతి నిధి:** రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లా కమలం పార్టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. జిల్లా అధ్యక్ష పదవికి సంబంధించి శుక్రవారం పోటీలో నిలిచేందుకు ఆశావాహు ల నుంచి జిల్లా ఇన్‌చార్జి పోతుగంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఫాండి స్వీకరించారు. కర్నూలు జిల్లా నుంచి సుమారు 10మంది నాయకులు ఆసక్తి చూపుతూ పత్రాలను దాఖలు చేశారు. జిల్లా అధ్యక్ష పదవికి 40ఏళ్ల నుంచి 60ఏళ్ల వయో పరిమితి ఉన్నవారిని నియ మించేందుకు మిగతా 2లో

### ఆలూరు
# నీదా..నాదా..

- అధికార పార్టీలో వర్గాల పోరు..
- ఇన్‌ఛార్జీ మా నాయకుడునంటూ ధీమా..
- అధిష్టానం మౌనం వెనుక ఆంతర్యమేంటో..?
- అధికారమున్నా నిరుత్సాహంతో కార్యకర్తలు
- లబోదిబోమంటున్న అధికారులు

చంద్రబాబుతో వీరభద్ర గౌడ

6లో

### క్రమశిక్షణతో చదివితే
# మంచి ఫలితాలు సాధించవచ్చు

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి


మాట్లాడుతున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి అధ్యాపకుల మాటలు వింటూ క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి మిగతా 2లో

### మూగజీవాలకు మేతగా
# కొత్తిమీర

- పడిపోయిన కొత్తిమీర ధర
- రూ.5 లకు కొత్తిమీర కట్ట అమ్మకాలు జరుపుతున్న రైతులు


2లో
కొత్తి మీరను మూగజీవాలకు మేతగా వదిలిన దృశ్యం

### కోట్ల ఆస్తి
# కాజేశారు..

- నును బ్రతికే ఉన్నా..
- నా భూమిని కబ్జా చేశారు..
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బాధితుడి ఆందోళన
- కూటమి నాయకుల అండతో భూకబ్జా చేసిన దొంగలు


6లో
సబ్ రిజిష్టర్ కార్యాలయం వద్ద బైఠాయించిన భూ యజమాని

# బీజేపీ అధ్యక్ష బరిలో వీరే..!

(మొదటి పేజి తరువాయి)

పార్టీ అధిష్టానం నిబంధన విధించింది. అయినప్పటికీ ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు దరఖాస్తులు చేశారు.

**జిల్లా అధ్యక్ష రేసులో వీరే:** కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్ష రేసులో 11మంది ఆశావాహులు ఉన్నారు. కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలంకి రామస్వామి మరోసారి అధ్యక్ష పదవికి పోటీలో నిలిచారు. అలాగే ఆదోనికి చెందిన నాయకులు విట్టా రమేష్ , ప్రస్తుత అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ సైతం బరిలో ఉన్నారు. మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర సైతం అధ్యక్ష రేసులో నిలిచారు. మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజుయాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మీసాల ప్రేమ్‌కుమార్, పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి అంబిలి కాశీవిశ్వనాథ్, మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, కౌతాళం మండలానికి చెందిన అక్కంతోట రామక్రిష్ణ, గోకులపాడుకు చెందిన సోమశేఖర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఆలూరు నాయకులు అంబన్న బరిలో నిలిచారు.

**జిల్లా అధ్యక్ష పగ్గాలు ఎవరికీ?:** జిల్లాలో భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవికి గతంలో పోటీ ఉండేది కాదు. అయితే 2014లో కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ సంస్థగతంగా బలం పెంచుకోవడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. పార్టీ పదవులకు తీవ్ర పోటీ నెలకొంది. జిల్లాలో సుమారు 11మంది దాకా ఆశావహులు పార్టీ అధ్యక్ష పదవికి పోటీ పడటం గమనార్హం. జిల్లా అధ్యక్ష పదవికి ఆర్ఎస్ఎస్ మద్ధతు ఎవరికి ఉంటుందో ఎవరికే అధ్యక్ష పదవి దక్కే అవకాశాలున్నాయి. కాగా అధ్యక్ష పదవి రేసులో ప్రస్తుత అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ మరోసారి అధ్యక్షునిగా తనకే ఇవ్వాలని పార్టీ హై కమాండ్‌ను కోరుతున్నారు. అలాగే కౌతాళం మండలానినికి అక్కంతోట రామక్రిష్ణ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబిలి కాశీవిశ్వనాథ్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. జిల్లాలోని ఆర్ఎస్ఎస్ మద్ధతు ఎవరికి ఉంటుందో అధ్యక్ష పదవి దక్కేఅవకాశం ఉండటంలో పదవి ఎవరికి దక్కుతుందోనన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. కమలం పార్టీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడు ఎవరు అన్నది ఈ నెల 10వతేదీన తేలనుంది.

# మూగజీవాలకు మేతగా కొత్తిమీర

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** కొత్తిమీర ధర పడిపోయింది. దీంతో వ్యాపారులు కొత్తిమీర ను కొనేందుకు ముందుకు రావడం లేదు. పంటను సాగు చేసిన రైతులు చేసేంది లేక పంట ఆదును దాటడంతో వ మాగజీవాలకు మేతగా వదులుతున్నారు. గోనెగండ్లలోని కబుల్, మాబు అనే రైతులు తాము సాగు చేసిన కొత్తిమీరను శనివారం మూగజీవాలకు మేతగా వదిలాడు. మండల వ్యాప్తంగా దాదాపు 500 ఎకరాల్లో కొత్తిమీరను సాగు చేశారు. కబుల్ అనే రైతు ఒక ఎకరంలో కొత్తిమీరకు రూ.80వేలు పెట్టుబడి పెట్టి పంటను సాగు చేశాడు. అయితే ధర లేక పోవడంతో వ్యాపారులు రాలేదు. దీంతో కొత్తి మీర రైతులు గ్రామంలో గంపలో కొత్తిమీర కట్టలు పెట్టుకొని రూ. 5 లకు ఒక కట్ట అమ్మకాలు జరుపుకుంటున్నారు. అయితే వంట సాగు చేసి 40 రోజులు ముగియడంతో ఇక చేసేది లేక మూగజీవాలకు వదిలివేస్తున్నారు.కొత్తిమీర రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**కొత్తి మీరకు మద్దత్తు ధర ప్రకటించాలి: కబుల్, కొత్తి మీర రైతు, గోనెగండ్ల, :** కొత్తి మీరకు ప్రస్తుతం ధర పలకడం లేదు. దీంతో సాగు చేసిన పంటను మూగజీవాలకు గ్రాసంగా వదిలి వేశాను. ఎకరం లో పంట సాగు చేశాను. అయితే పంటకు గిట్టు బాటు ధర లభించలేదు. చేసేది లేక పంటను వదిలివేశాను. దాదాపురూ.80వేలు నష్టం వచ్చింది. ప్రభుత్వం కొత్తి మీరకు మద్దత్తు ధర ప్రకటిస్తే బాగుంటుంది.

## క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

(మొదటి పేజి తరువాయి)

జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కింద అన్నం అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. పది మందికి అన్నం పెట్టిన డొక్క సీతమ్మ పేరుతో తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 475 కళాశాలల్లో పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కళాశాలలో గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి మంత్రి దృష్టికి తీసుకురావడంతో వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అధ్యాపకుల పట్ల గౌరవంతో ఉంటూ క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడతారని అన్నారు. కళాశాలలో నిరుపేద విద్యార్థులకు అందించే నోటి కాడ భోజనాన్ని గతంలో వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ విద్యార్థుల బాధలను గుర్తించి ప్రతి ఒక్కరికి కడుపు నిండా భోజనం పెట్టి ఎంతో మంది ఆకలి తీర్చేందుకు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు తగినన్ని గదులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రిన్సిపల్ మంత్రికి తెలియజేయడంతో వెంటనే అధికారులు అదనపు గదులు నిర్మించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్ రావు, ఎంఈఓలు వెంకటరామి రెడ్డి, వెంకట సుబ్బయ్య, హెచ్ఎం రాజయ్య, తదితర నాయకులు, అధికారులు, అధ్యాపకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలి

(మొదటి పేజి తరువాయి)



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న దృశ్యం



విద్యార్థినిలకు భోజనాన్ని వడ్డిస్తున్న దృశ్యం

1,63,750మంది విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా మేధోశక్తి, శారీరకబలంతోపాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ కూడా ప్రతిరోజు ఒకటే రకమైన మెనూ కాకుండా రోజుకో విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. సోమవారం కూరగాయల పలావ్, కోడిగుడ్డుకూర, వేరుసెనగ బెల్లం చిక్కి, మంగళవారం పులిహోర, దొండకాయ పచ్చడి, బుధవారం కూరగాయల అన్నం, ఆలూకూర్మ, ఉడికించిన గుడ్డు, గురువారం సాంబార్‌బాత్ లేక లెమన్‌రైస్, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు. ఉడికించిన కోడిగుడ్డు, శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్ ఈ విధంగా ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్‌లతో సమతుల ఆహారం ఉండే విధంగా మెనూ ఉందని సీఎస్ వివరించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ జిల్లాలో ఈ పథకం సమర్ధవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ బి.నవ్య, ఆదోని సబ్‌కలెక్టర మౌర్యభరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్, డీఎస్పీ మహబూబ్‌బాష, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, డీవీఈవో వై.పరమేశ్వరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సరళదేవి, ఒకేషనల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగస్వామి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు నైపుణ్యంతో మెళకువలు అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజి తరువాయి)



హాజరైన విద్యార్థినులు



విద్యార్థినులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ రాజకుమారి, మంత్రి ఫరూక్

ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో మధ్యాహ్న భోజనే పథకం లాంఛనంగా ప్రారంభించారు జిల్లా కలెక్టర్ రాజకుమారి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డిఐఈఓ సునీత, కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖరప్ప, ఉర్ధూ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కరీముల్లా , ఉర్ధూ కళాశాల ఇన్‌స్పెక్టర్ అస్మద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థినులను ఉద్దేశించి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇంటర్ జూనియర్ కళాశాలలో డ్రాపవుట్స్ తగ్గించేందుకు ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్ధానం మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూల్ ప్లస్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 475 ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇందుకోసం రూ.27.39 కోట్లు వచే విద్యా సంవత్సరంలో 85.84కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. బోధనా విధానాన్ని మెరుగుపరిచేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్‌లను ఏర్పాటు చేశారన్నారు. క్రమం తప్పకుండా పేరెంట్-టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారన్నారు. రోజువారీగా విద్యార్థుల పనితీరు, హోం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా మాక్, చిన్న ప్రశ్నలపై ఎక్కువ దృష్టి ఉంటుందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎంసెట్, నీట్ పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను అందజేస్తారన్నారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం అమలుకు చర్యలు చేపట్టారని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని, ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు ప్రమాణాలను రూపొందించామన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యం గల మెళుకువలను అందిపుచ్చుకుని ఉన్నతమైన ఆలోచలను కలిగి ఉండాలని ఉద్బోదించారు. ప్రభుత్వం విద్యారంగంలో అనేక కీలక మార్పులను తీసుకుని వచ్చి వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన మెనూతో ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తోందన్నారు. 1941లో జన్మించిన డొక్కా సీతమ్మ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టడం జరిగిందన్నారు. అప్పట్లో డొక్కా సీతమ్మ నిరుపేదలకు ఉచితంగా భోజనం పెట్టే అంశాన్ని ఆకలిగి ఉందని అప్పటి పాలకులు డొక్కా సీతమ్మను పరీక్షించారు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని భర్త వారించినా అప్పి పాలకులకు నీటిలో భోజనం ఇచ్చేందుకు వెళ్లిన డొక్కా సీతమ్మకు ప్రకృతితో పాటు దైవం కూడా అనుకూలించి గోదావరి నది మధ్యలో రెండుగా చీలి బాటను వేసిందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుఉని సానుకూల దృక్పథకాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. మార్కుల కోసం కాకుండా విషయ పరిజ్ఞానంపై కమాండ్ పెంచుకుంటే పోటీ పరీక్షల్లో నెగ్గుకొచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జనవరి కొత్త సంవత్సరానికి వచ్చిన నోట్ పుస్తకాలు, పెన్నులును కళాశాలలో విద్యార్థినులకు మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారిలు పంపిణీ చేశారు.

# తహసీలార్‌పై చర్యలు తీసుకోవాలి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** సచివాలయ ఉద్యోగులను అవమానపరచిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాని శనివారం మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్లు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఏటూరు రవికుమార్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామచంద్ర, జనరల్ సెక్రటరీ బాలయ్య, కోశాధికారి రాజశేఖర్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు వంశీ, కార్యవర్గ సభ్యులు కుమారస్వామి, ఖాజా, రమేష్, సుంకన్న మాట్లాడారు. ప్రభుత్వ పాలనను కొత్త పుంతలు తొక్కిస్తూ అహర్నిశలు కష్టపడుతున్న సచివాలయం ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తించిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలి



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**– మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులు అంకితభావంతో పోటీల్లో పాల్గొంటేనే విజేతలుగా నిలుస్తారని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తంలు అన్నారు. శనివారం దిన్నెదేవరపాడు సమీపంలోని కేఈ నివాసంలో 50వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో కబడ్డీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని పోటీల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కేఈ జగదీష్‌కుమార్, శ్రీనివాసులు, రాష్ట్ర కబడ్డీ సంఘం కార్యదర్శి కుమారి పద్మపబాల, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జునరెడ్డి, శుభకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## పలు కార్యాలయాల్లో కాళీ కుర్చీలతో దర్శనం



చాగలమర్రిలోని ఉపాధిహామీ కార్యాలయంలో ఒక్కరు మాత్రమే హాజరైన దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** కార్పోరేటు కార్యాలయాలలో ఉద్యోగ సిబ్బందికి వారం చివరి రెండు రోజులు అంటే శని, ఆదివారం రెండు రోజల పాటు వీకెండ్ హాలిడెస్ను ఎంజాయ్ చేస్తారు. అదే సాంప్రదాయం ప్రభుత్వ కార్యాలయాలకు కూడా పాకింది. మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడిఓ, ఉపాధిహామి కార్యాలయంలో చాగలమర్రితో పాటు మండలంలోని సచివాలయాలలో శని వారం ఉదయం 11.00 గంటలైన ఉద్యోగులు విధులకు హాజరు కాక పోవడంతో ఖాళీ కుర్చిలు దర్శనమిస్తు న్నాయి. ప్రతి కార్యాలయంలో ఒకరు ఇద్దరు తప్ప ఉద్యోగులందరు హాజరుకానీ పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం ఉన్నత అధికారుల పర్య వేక్షణ లోపం, ఉద్యోగుల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వెరసి ఆవసరాల నిమిత్తం కార్యాలయాల వద్దకు పని మీద వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురౌ తున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు పర్యవేక్షించి అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రం లోని కార్యాలయాల్లో ఖాళీగా దర్శనం కుర్చీలు ఇస్తుంటే, గ్రామాల్లోని సచివాలయాల్లో ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు.

## రెవెన్యూ సదస్సుకు ఆలస్యంగా వచ్చిన తహశీల్దార్ - వెనుతిరిగిన ఫిర్యాదారులు




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని డి.వనిపెంట గ్రామంలో నిర్వహించవలసిన గ్రామ రెవెన్యు సదస్సుకు స్థానిక తహశీల్దార్ రవికుమారు లేటుగా వచ్చిన లేటుస్టుగా వచ్చారని సమస్యల కోసం వచ్చిన ప్రజలు వెన్ను తిరిగి వెళ్లాల్సి వచ్చిందని గ్రామ సర్పంచ్ బాలీశ్వర్రెడ్డి, గ్రామానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు సమయ పాలన పాటించక పోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారం కాక పలు ఇబ్బందులకు గురౌతున్నారని వారు విమర్శించారు. కుటుమి ప్రభుత్వ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తరువాత రైతులకు చెందిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాలలో రెవెన్యు సదస్సులు ఏర్పాటు చేసి భూ యజమానుల ద్వారా సమస్యలకు సంబంధించి వినతులను అధికారులు స్వీకరిస్తున్నారు. అదే విధంగా శనివారం మండలంలోని డి.వనిపెంట గ్రామంలో రెవెన్యు సదస్సు నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బాలీశ్వర్రెడ్డిని ఆహ్వానించారు. అయితే ఆయన సభ ప్రారంభానికి ముందే హాజరయ్యారు. సభ నిర్వహించాల్సిన తహశీల్దారు మాత్రం మధ్యాహ్నం 12:30 గంటలకు హాజరయ్యారు. తహశీల్దారు రవికుమార్ సమయపాలన పాటించక పోవడం వల్ల తాను, సమస్యలు విన్నవించటానికి వచ్చిన గ్రామానికి చెందిన రైతులు తహశీల్దారు కోసం వేచి చూసి విసిగి కొంత మంది ఇళ్లకు వెళ్ళి పోయారని, అధికారులు తమ విధుల నిర్వహణ పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం తగదని సర్పంచ్ బాలీశ్వర్రెడ్డిఆరోపించారు. ఆలస్యంగా వచ్చి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దారు సదస్సులో పాల్గొనడంతో సమస్యలతో వచ్చిన వారిలో వయసు మల్లిన వారు ఏక్కువ మంది ఉండటంతో వారి ఆకలితో అలమటించి ఇళ్ళకు వెళ్ళి పోయారు. ఎట్టకేలకు సమస్యను పరిష్కరించుకోవాలని అక్కడే వేచి ఉన్న అతి కొద్ది మంది వారి ఫిర్యాదులను అందజేసి వెళ్ళారు. సమస్యలు పరిష్కారం అవుతాయో లేదో కాని అధికారుల కోసం వేచి ఉండటమే ఒక పెద్ద సమస్యగా మారిందని గ్రామ ప్రజలు బాదను వెల్లడిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు చర్యలు చెపట్టి సమస్యల పరిష్కారం చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మద్దిలేటి, వీఆర్వో సిహెచ్ విజయలక్ష్మి రెవిన్యూ సిబ్బంది, ఆర్ఐ సత్తార్ పంచాయితీ కార్యదర్శి ఫైరోజా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలి




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీ మేరకు వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వాలంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వాలంటీర్లు భిక్షాటన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కె.శ్రీనివాసులు, వాలంటీర్లు నూర్‌అహ్మద్, విజయ్‌కుమార్, కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం చెప్పి ప్రతి పని చేయడమే కాకుండా కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వాలంటీర్లను విస్మరిం చిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు వాలంటీర్లను రెగ్యులర్ చేసి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ, చంటి, అఖిల్, వాలంటీర్లు రామాంజనేయులు, శేఖర్, రవి, విజయ్, శివ, మనోజ్, అశోక్,గౌసియా, మమతారాణి, గోవిందమ్మ, గౌతమి, మీనాకుమారి, రేష్మ, తార, సురేఖ, సోమేశ్వరి, రాణి, ప్రభావతి, సువర్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజా సేవకై అందుబాటులో ఉండాలి - జడ్పీ సిఈఓ



**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి సచివాలయ సిబ్బంది ప్రజా సేవకై ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని జడ్పీ సిఈఓ నాసార రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మహానంది మండలంలోని మహానంది సచివాలయాన్ని, తిమ్మాపురం ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ సర్వే, హౌసి హోల్డ్ జియోటాగ్ సర్వే, ఎన్‌పిసిఐ సర్వేలను వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం సిబ్బంది బయోమెట్రిక్‌ను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. విధుల పట్ల, ప్రజా సేవలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. వీరి వెంట ఎంపీడీఓ మహమ్మద్ దౌలా, ఈఓఆర్‌డి నాగేంద్రుడు, జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి, తదితర సిబ్బంది ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ కార్యక్రమం



జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : మండలంలోని భాస్కరాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఈసిసిఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్త రేవతి ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమక్ష్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త రేవతి మాట్లాడుతూ ప్రీస్కూల్‌కు వచ్చే చిన్నారులలో వారి చిన్న కండరాలు, పెద్ద కండరాలు అభివృద్ధి ఎలా ఉంది, అలాగే వారిలో ఉన్న సృజనాత్మకత, పరిజ్ఞానం, శాస్త్రీయత పరిజ్ఞానం తెలిపే కార్యక్రమం ఈసిసిఈ కార్యక్రమం అని అన్నారు. ప్రతి నెల 5వ తేదీన యర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ నిర్వహిండం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కరుణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రాజకుమార్, ఆశా కార్యకర్త నిర్మలమ్మ, ఆయా సరస్వతి, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మస్తానయ్య స్వామి ఉరుసు



ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని జి.ఎర్ర గుడి గ్రామంలో శనివారం మస్తాన య్యస్వామి ఉరుసు ప్రశాంతంగా ముగి ంంది. శనివారం తెల్లవారు జామున 3.00 గంటలకు ప్రారంభమైన మస్తానయ్యస్వామి ఊరేగింపు మధ్యాహ్నం 1.00గంటల వరకు గ్రామంలో కొనసాగింది. గుర్రంపై మస్తాన య్యస్వామి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వద్ద మస్తానయ్య స్వామికి ప్రజలు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమలలో సర్పంచ్ జిట్టా వరలక్ష్మి, ఎంపీటీసీ పార్వతమ్మ, మాజీ సర్పంచులు రామచంద్రారెడ్డి, బీసీ వెంకటస్వామి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జిట్టా లక్ష్మిదేవి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, వీఆర్‌వో రంగన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎస్ఐ జయశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం..

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్టేట్ సీడ్ డేవేలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం విజయవాడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ తో కలిసి ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఆయన వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## సీఎస్‌కు ఘనస్వాగతం



**కర్నూలు, మేజర్‌న్యూస్‌పతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన విజయానంద్‌యాదవ్ తొలి పర్యటన కర్నూలు జిల్లాకు వచ్చిన సందర్భంగా యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. యాదవ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కంది వరుణ్‌కుమార్‌యాదవ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లికార్జున, యాదవులు విజయానంద్‌యాదవ్‌కు పూలమొక్కను అందజేశారు.

# విద్యార్థులు తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలి



విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే బీవీ

- విద్యారంగంలో మార్పులు తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం
- వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలను నాశనం చేసింది
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యారంగంలో పెను మార్పులు తీసుకొస్తున్నారని, పేద విద్యార్థిని, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంతో ముందుకు తీసుకెళ్తుందని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జూనియర్ బాలురు కళాశాల, మహిళల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంను ఎమ్మెల్యే బీవీ గారు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఇటు కళాశాలలోనూ, మరోవైపు పాఠశాలు అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, విద్య విషయంలో పకడ్బందీ ప్రణాళికతో చేస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ పేరుమీద మధ్యాహ్న భోజనం కళాశాల పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా మంత్రి నారా లోకేష్ ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, బ్యాగులు అందించడంతోపాటు మరోవైపు కళాశాలలో భోజన పథకాన్ని ఏర్పాటు చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఈ మధ్యాహ్న భోజన పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థను నాశనం చేసి ప్రజలందరికీ ఇబ్బందులు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ చెప్పిన పథకాలు తూచా తప్పకుండా దశలవారీగా అమలు చేస్తున్నారని, కేవలం వైసీపీ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలు మొదలు పెట్టిందని విమర్శించారు. అతి త్వరలో తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల నిర్ణయాలను కూడా దాన్ని సరిచేసి రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి రాష్ట్ర ప్రజలంతా హర్షిస్తున్నారని, మంచి ప్రభుత్వానికి మంచి పేరు వస్తున్నా దాన్ని ఏదో రకంగా వైసీపీ విషపూరితమైన ఆలోచనలతో చెడగొట్టాలని ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీవో

**పత్తికొండ టౌన్ ,మేజర్ న్యూస్ :** విద్యార్థులు లక్ష్యంతో చదవాలని సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆర్డీవో భరత్ నాయక్ పేర్కొన్నారు శనివారం స్థానిక పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత గానో కృషి చేస్తుందన్నారు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని తెలిపారు తెలిపారు ప్ర. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పదవ తరగతి వరకు చదివి ఇంటర్మీడియట్ చదువు కోసం విద్యార్థులు మండల, నియోజకవర్గ కేంద్రాలలో చదువుల కోసం వచ్చే విద్యార్థుల మధ్యాహ్న భోజనం కోసం ఇబ్బందులు పడకుండా జూనియర్ కళాశాలలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ఇంటి దగ్గర నుండి ప్లేట్లు. గ్లాస్ తీసుకురానవసరం లేదని అందుకోసం ఎమ్మెల్యే కె శ్యామ్ కుమార్ 40 వేల రూపాయలతో ప్లేట్లు గ్లాసులు కొనుగోలు చేసేందుకు ప్రిన్సిపాల్ కు నగదును అందజేశారు. 2014-19 మధ్య ఇంటర్ విద్యార్థులకు టీడీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేసింది. అయితే ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసిందన్నారు. ఈ విషయంపై 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల వేళ యువగళం పాదయాత్రలో అనేక మంది విద్యార్థులు నారా లోకేశ్ వద్ద తమ గోడు వెల్లబోసుకున్నారు. యువ గళం పాదయాత్రలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈరోజు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి లంచ్ బాక్సులు తీసుకురానవసరం లేదన్నారు విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి స్థాయిలో ఉండాలన్నారు చెడు అలవాట్లకు లోనవ్వకుండా మంచి మార్గంలో వెళ్లాలని విద్యార్థులకు సూచించారు అనంతరం ఎమ్మెల్యే శ్యాంబాబు ఆర్డిఓ భరత్ నాయక్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనము చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సీఐ జయన్న ఎంఈఓ రమేష్ టిడిపి నాయకులు, శ్రీధర్ రెడ్డి, బత్తిన లోకనాథ్, ఆలమకొండ నబి. తిమ్మాయ్య చౌదరి , కడవల సుధాకర్ పాల్గొన్నారు

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు



పరిశీలిస్తున్న కమిషనర్ ఎస్.రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం మునగాలపాడులోని తాగునీటి సరఫరా (పంపింగ్‌స్టేషన్) కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. నిరుపయోగంగా ఉన్న మోటార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలన్నారు. అవసరమైన కొత్త యంత్రాలు, ఇతర మెటీరియల్ ఆవశ్యకతను ముందగానే గుర్తించాలన్నారు. ఆయన వెంట డీఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

# అన్నదాత అవయవదానం



పెద్దయ్య(ఫైల్‌ఫోటో)

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** అన్నదాత బ్రెయిన్ డెడ్ కావడంతో అతని అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే.. కల్లూరు మండలంలోని దొడ్డిపాడు గ్రామానికి చెందిన పెద్దయ్య(59) వ్యవసాయదారుడు. ఈ నెల 2వతేదీన తీవ్రమైన తలనొప్పితో మెదడులో ఏదో పగిలినట్లు శబ్దం వచ్చినట్లు చెప్పడంలో వెంటనే కర్నూలులోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. రోగిని పరిశీలించిన వైద్యులు తలలో బ్లడ్ క్లాట్ అయిందని గుర్తించారు. అతనిని రక్షించడానికి వైద్యులు రెండురోజులు ఎంతో శ్రమించినా ఫలితం దక్కలేదు. శనివారం ఉదయం అతనికి బ్రెయిన్ డెడ్ అయినట్లు గుర్తించారు. దీంతో అవయవదానంపై ఏపీ జవన్‌దాన్ సమన్వయకర్త డాక్టర్ రాంబాబు బృందం, కిమ్స్ ఆసుపత్రిలోని అవయవదాన సమన్వయకర్తలు మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులకు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యులు అంగీకారంతో లివర్, రెండు కిడ్నీలు దానం చేశారు. చనిపోతూ కూడా మరో ముగ్గురికి ప్రాణదానం చేయడం మాకు గర్వంగా ఉందని భార్య, కుమారులు పేర్కొన్నారు.

# ఘనంగా బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు



కొలనుభారతిలో పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలో టీడీపీ నాయకులు నంద్యాల ఎంపీ, లోక్‌సభ టీడీపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి పుట్టినరోజును పురస్కరించుకుని శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కెవి శివా రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన ంతరం కరివేనలోని మానవతా వృద్ధాశ్రమంలో ఎంపీ బైరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురికి బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ నాయుడు, మాజీ సర్పంచు రామకృష్ణుడు, మహబూబ్ బాషాలు, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో కేక్ కటింగ్ :** మండలంలోని మరో వర్గానికి చెందిన టీడీపీ నాయకులు ఎంపీ డా.బైరెడ్డి శబరి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కె.వి.ఆర్ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**డోన్ ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును కళాశాల ప్రిన్సిపల్ లాలప్ప అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ సమితి చైర్మన్ మాధవ నాయుడు ముఖ్య అతిధిగా విశ్రాంత ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి లతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లాలెప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఈ సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు స్టడీ మెటీరియల్ ను అందచేశారని, ఇప్పుడు ఏకంగా పేద పిల్లల పాలిట ఆపద్బాంధవుడై మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు అని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి వెళ్తే ముఖ్యమంత్రితో పాటు తాము కూడా సంతోషిస్తామని తెలిపారు. విశ్రాంత ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ పేదరికంలో ఉన్నటు వంటి పిల్లలకు ఈ మధ్యాహ్న భోజన పథకం ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని దీని విద్యార్థులు ఉప యోగించుకోవాలని కోరారు. మాధవ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కు ఒక విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి గా ఉన్నా డు అని అయన కుమారుడు విద్యాశాఖ మంత్రిగా ఉ న్నాడని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి విద్యా ర్థుల జీవితాలలో వెలుగు నింపాలని నిర్ణయిం చుకు న్నారని ఇక విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి ఫలితా లను సాధించి వారికి కానుకగా ఇవ్వాలని తెలి పారు. కార్యక్రమం లో స్థానిక మాజీ కార్పొరేటర్ సుం కన్న, కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి కర్ణాకర్ , రాయ పాటి శ్రీనివాస్ , అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతి సుం దర్ రాజు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

**విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఒక వరం గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రభు చరణ్ :**



కళాశాల విద్యార్థినిల కు మధ్యాహ్న భోజన పథకం ఒక వరం అని గణిత శాస్త్ర అధ్యాపకులు ప్రభు చరణ్ అన్నారు. నగరంలోని శివారు ప్రాంతాల నుంచి కళాశాలకు వస్తుంటారని మధ్యాహ్న భోజన పథకం లేనప్పుడు వారు ఇంటికి వెళ్లి మళ్లీ స్టడీ వరకు రావడం చాలా కష్టంగా ఉండేదని వారి కష్టాలు తొలగి స్టడీ వరకు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**మధ్యాహ్న భోజన పథకం ఆనందంగా ఉంది. మధులత సీనియర్ ఎంపీసీ :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం పెట్టడం ఆనందంగా ఉందని సీనియర్ ఎంపీసీ మధులత అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తమకు మధ్యాహ్న భోజన పథకం వరం లాంటిదని, వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన తాము అర్థాకలితో అలమటించేవారమని మధ్యాహ్నం భోజనం ద్వారా తమకు ఎంతో మేలు జరుగుతుందని మా పాలిట దేవుడిలా ఈ పథకాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి మా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానికఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజన పథకాన్ని శనివారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజూనియర్ కళాశాల విద్యార్థుల కు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు, ప్రతీ ఒక్కరి ఆకలి తీర్చాలనే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు .కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ కళాశాలలో అమలు చేస్తున్నామని, 1,48,419 మంది పేద విద్యార్థుల ఆకలి తీర్చనున్న మధ్యాహ్న భోజన పథకమని, ఈ సంవత్సరానికి 27 కోట్ల 39 లక్షలు, వచ్చే విద్యా సంవత్సరానికి 85 కోట్ల 84 లక్షలు ఖర్చు చేయనున్న ప్రభుత్వం అని, డొక్కా సీతమ్మ స్ఫూర్తిని కొనసాగించేలా పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.విద్యార్థి దశ నుంచి చెడు వ్యసనాలకు డ్రగ్స్, గంజా యి లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. జూనియర్ కళాశాలకు ఆరు నెలల్లో కొత్త రూములు ఏర్పాటు చేస్తామని ,అలాగే కొత్త వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అఖిల ప్రియ హామీ ఇచ్చారు. జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన అని పథకాన్ని అమలు చేసినందుకుముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థులకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే వారి భవిష్యత్తుకు బంగారు బాట తీర్చిదిద్దేది ఉపాధ్యాయులన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించి వారితోపాటు కూర్చొని ఎమ్మెల్యే అఖిలప్రియ భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ ,శానిటరీ అధికారి బాలస్వామి,కౌన్సిలర్ హుస్సేన్ భాష, ఎద్దుల పాపమ్మప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు,అధ్యాపకులు , టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బంగారు భవిష్యత్తును వినియోగించుకోండి : ఎమ్మెల్యే, కాతా



పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే, కాతా

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మిడుతూరుప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శనివారం రాష్ట్రమంతటప్రారంభించారు. ముందుగా నియోజకవర్గం లో ఎమ్మెల్యేగిత్త మిడుతూరుప్రభుత్వ జూనియర్ కళాశాలనుతరగతి గదులు, ల్యాబ్ సందర్శించారు. అనంతరం క్లాస్ రూముల్లో విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కళాశాలల్లో మరియు జిల్లాలో 21 మండలాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సీఎం చంద్రబాబు రాష్ట్ర మంతటా ప్రారంభించారు. మిడుతూరులో కళాశాలలోఎమ్మెల్యే గిత్త జయసూర్యఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా . ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ అని అన్నారు. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలన్నారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ కనిపించినా వెంటనే ప్రభుత్వాన్ని అధికారులకుఅప్రమత్తం చేయాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించే విధంగాప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కోరారు. ఏమన్నాడు కాలేజీని నాలుగు గదులకు మంజూరు చేస్తానని అనంతరం నందికొట్కూరు కూడా పాలిటెక్నిక్ కాలేజ్ మంజూరు చేయించమని నారా లోకేష్ ను కలిశానని త్వరలోనే నందికొట్కూరు తాలూకాకు పాలిటెక్నిక్ కాలేజ్ మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని అన్నారు. మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలకు మా కుటుంబము కాలేజీ ఉండడానికి ఎంతో కృషి చేశారని దీనికోసం విద్యార్థులు బంగారు భవిష్యత్తు గా వినియోగించుకోండి ఖాతా కుటుంబము కాలేజీకి భవిష్యత్తుకు పునాది వేశారని నాణ్యత నైపుణ్యం కాలేజీలోనే విద్యార్థులను వెలికి తీసి వారిని ఐపీఎస్ ఐఏఎస్ తదితర ఉన్నత ఉద్యోగాలను సాధించేలా చిర్చిదిద్దాలని కళాశాల అధ్యాపకులకు కాతారమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి మాజీఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లుయాదవ్ సర్పంచ్ జయ లక్ష్మమ్మ, వంగాల శివరామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గుండం సర్వోత్తమ్ రెడ్డి, స్వామి రెడ్డి సుధాకర్ యాదవ్ గోకారి నరసింహ గౌడ్ ఐ టిడిపి కన్వీనర్ ఇంతియాజ్ భాష మండల అధికారులు ఎంపీడీవో దశరథ రామయ్య ఎంఈఓపైజున్నిసబేగం, ప్రిన్సిపల్ శంకర్ నాయక్ వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ లెక్చరర్స్ తిరుమలేశ్వర్ రెడ్డి ఎల్లన్న సీతారామరాజుతదితర గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించడానికి కష్టపడి చదవాలి



పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** విద్యార్థులు లక్ష్యాలు మాత్రమే పెట్టుకోకుండా వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాల విద్యార్థులకు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం తో మండల కేంద్రంలోని ఆర్ సి ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి కమిటీ సభ్యులు మల్లెల రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యను అందిస్తుందని, గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కొరకు ఆరోగ్యకరమైన భోజనం అందించాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని జూనియర్ కళాశాలలో కూడా ప్రారంభించడం జరిగిందని, భోజనాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని,ధనాన్ని ఎవరైనా దోచుకోవచ్చు కానీ విద్యను ఎవరు దోచుకోలేరని విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను చాటి దేశానికి రాష్ట్రానికి కళాశాలకు తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ ఓంకార్ యాదవ్, టిడిపి నాయకులు గోవిందరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రాం భూపాల్ రెడ్డి,విశ్వేశ్వరరెడ్డి,పూడిచేర్ల శివుడు, మీదివేముల రామాంజనేయులు,విజయుడు, సర్కార్,శంసుద్దీన్, వివిధ గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బుడ్డా

- ఈ కళాశాల నుంచే ఉన్నతంగా ఎదిగారు
- రైతు బాగుంటేనే... విద్యాభివృద్ధి సాధ్యమవుతుంది
- కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లోకేష్ ధ్యేయం
- వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



వజ్రోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, ఎందరికో ఉజ్వల భవిషత్‌ను అందించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వజ్రోత్సవ వేకలను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించగా మొదటి రోజు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయికి చేరుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. ఎందరికి ఉజ్వల భవిషత్‌ను అందించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధే తన ధ్యేయమని అన్నారు. వజ్రోత్సవ వేడుకలను పూర్వపు విద్యార్థులంతా విరాళాలు వేసుకొని ఎంతో ఆర్భాటంగ జరపడం అభినందనీయమని, కళాశాల రుణం తీర్చుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి కళాశాలను అభివృద్ధి చేస్తానని అన్నారు. విద్యారంగానికి పెద్దపీఠ వేసే ఏకైక ప్రభుత్వం టిడిపినేనని అని,కూటమి ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి విద్యనందించాలనే సంకల్పంతో సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అంకిత చేశానని అన్నారు. రైతు బాగుంటేనే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, పాడిపంటలతో విరాజిల్లితే తమ పిల్లలను చదివించుకునేందుకు వెనుకాడరని, అందుకు సాగునీటిని అందించి రైతు కుటుంబాలో వెలుగులు నింపానని అన్నారు. నారాలోకేష్ విద్యాశాఖమంత్రిగా రావడం వల్లే నేడు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. లోకేష్ ఆలోచనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తుందని అన్నారు. వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయని , వారిని ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కళాశాల పూర్వపు విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే టీడీపీ ధ్యేయం

### : పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. పలు కాలనీల్లో నిర్మించిన సీసీ రోడ్లును పరివీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో పాటుపడుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామాంజనేయులు, యుద్ధం రమణ, తహెరాబి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం | 05 జనవరి 2025

# ఆలూరు నీదా..నాదా..



చంద్రబాబుతో వైకుంఠం దంపతులు

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని దాపురించింది అన్న చందంగా ఉంది మన ఆలూరు పరిస్థితి. టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ ఆలూరు నియోజ వర్గంలో సీనియర్ టిడిపి నాయకుల మధ్య సై అంటే సై అంటూ ఇటు ప్రస్తుత ఇన్చార్జీ వీరభద్ర గౌడ అటు వైకుంఠం దంపతులు తమ వర్గాలతో బలాలు నిరూపించుకుంటు న్నారు. ఇందులో బాగంగా నూతన సంవత్సర వేడకల్ని ఇద్దరు వేర్వేరుగా ఏర్పాటు చేసుకొని తన బలమెంతో పార్టీ పెద్దలకు తెలియజేయా లని భావించారో ఏమో కానీ వీరి ప్రవర్తనలతో నియోజవర్గంలోని నాయకులు,కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వైకాపా ప్రభుత్వంలో గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉండి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని పార్టీ కోసం,నియోజకవర్గ నాయకుల కోసం పని చేసిన తెలుగుతమ్ముళ్లకు పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రయోజనం లేదని పలువురు ఆవేధ నను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడి పి భారీ ఆధిక్యంతో విజయం సాధించినప్ప టికీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థిని మార్పు చేయండంతోపాటు ఎన్నికల సమయంలో అభ్యర్థి నిర్లక్ష్యం కారణంగా ఆలూరు నియోజవర్గంలో టిడిపి ఓటమి పాలు కావడం జరిగిందని నేటికీ మండి పడుతున్నారు. అయితే రాష్ట్రంలో అధికారం ఉంద న్న ఆశతో తమకు ఏమీ ఇబ్బందులు ఉండవని ధైర్యంగా ఉండాల్సిన సమయంలో ప్రస్తుతం నియోజక వర్గ నాయకులు చేస్తున్న పనులకు రెండు వర్గాలుగా చీలడమే కాకుండా నియోజకవర్గ ఇన్చార్జీ మా నాయకుడు అంటే కాదు మా నాయకుడేనంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఆయా వర్గాలకు సంబంధించిన నాయకులు ఆయా మండల అధికారుల దగ్గరకు వెళ్లి తమ నాయకుడే నియోజకవర్గ ఇన్చార్జీ అని కాబట్టి తమ కార్యకర్తలకు మాత్రమే మీరు పని చేయాలనే ఒత్తిళ్లతో ఆజమాయిషీ చేస్తుండటంతో ఆయా శాఖల మండల అధికారులు లబో దిబోమం టున్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులు చేయవచ్చని కానీ అధికార పార్టీలోనే రెండు వర్గాలకు చెందిన వారికి ఏ విధంగా మేము న్యాయం చేయాలో అర్థం కావడం లేదని తలలు పట్టుకుంటున్నారు. నియోజకవ ర్గంలో ఈ వర్గాల పోరు గత కొన్ని నెలలుగా ఉంటున్నప్పటికీ పార్టీ అధిష్ఠానం మాత్రం ఎం దుకు మౌనంగా ఉందోనని పలువురు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఇక్కడ పరిస్థితులు తెలిసినప్పటికీ వైకుంఠం దంపతులకు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం అప్పచెప్పడంతోనే ఈ వర్గ పోరు తారా స్థాయికి వెళ్లిందని చర్చించు కుంటున్నారు. అధిష్ఠానం మాత్రం ఈ వ్యవహా రంపై త్వరలోనే జోక్యం చేసుకుని ఇన్చార్జి విష యంలో ఏదో ఒక నిర్ణయాన్ని ప్రకటించకపో తే రానున్న స్థానిక ఎన్నికలలో నియోజకవర్గం లో పార్టీతో పాటు కార్యకర్తలు కూడా నష్టపో వాల్సి వస్తుందని సూచిస్తున్నారు.

# కోట్ల ఆస్తి కాజేశారు..



కబ్జాకు గురైన భూమి



సబ్ రిజిష్టర్‌తో వాగ్వివాదానికి గురైన భూ యజమానులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** నేను చావ లేదు...15 సంవత్సరాల క్రితం నేను చచిపోయినట్లు మరణ ధృవీకరణ పత్రం సృష్టించి నా 6ఎకరాల 51 శెంట్ల భూమిని కబ్జా చేశారు. భూకబ్జా దారులకు డాక్యుమెంట్ రైటర్లు, అధికారులు అండ ఉండడంతోనే కోట్ల విలువ చేసే నా భూమిని కొందరు కాజేశారంటూ, ఆదోని పట్టణం మండిగిరి నివాసకుడు 90ఏళ్ల వృద్దుడు యగ్గటి ఈశ్వరప్పకు తన ఇద్దరు కుమారులతో కలిసి సబ్ రిజిష్టర్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేశాడు. ఈ భూకబ్జాదారులకు కూటమి నాయకుడు ఒకరు అండ ఉన్నట్లు తెలుస్తోంది. ఆదోని భూకబ్జాలకు నిలయంగా మారింది. ఆదోని పరిసర ప్రాంతాల్లో స్థలాలు కొనాలంటే ప్రజలు బెంబేలెత్తుతు న్నారు. కారణం వారి స్థలాలు ఎవరు ఎప్పుడు కబ్జా చే స్తారేమోనని భయం. పట్టణంలోని మండిగిరి పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న యగ్గటి ఈశ్వరప్పకు భార్య శాంతమ్మ, కొడుకులు మోహన్ కుమార్, సునీల్, కూతురు ఉన్నారు. మండిగిరి పంచాయతీ పరిధిలో ఈశ్వరప్ప పేరు సర్వే నెం. 321/ఏలో 7.40 ఎకరాల భూమి ఉంది. ఈ పొలం మధ్యలో నేషనల్ హైవే పోవడంతో 90శెంట్ల భూమి రోడ్డుకెళ్లింది. ప్రస్తుతం 6.51 ఎకరాల భూమి మిగిలింది. ఈభూమి తనదేనని, యగ్గటి ఈశ్వరప్ప కుమారుడు నేనే అని నంద్యాల పట్టణం ఉప్పర పేటకు చెందిన ఆముదాల భాస్కర్ వారసత్వం కింద భూమి నాకే చెందుతుందని 2024 డిసెంబరు 31వ తేదిన గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామానికి చెందిన చాకలి ఈరన్నకు పవర్ ఆఫ్‌పట్టా కింద రిజిష్టర్ చేయించడంతోపాటు ఆ పొలంలో ప్లాట్లు వేసినట్లు డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్ల విక్రయాలను ప్రారంభించాడు. ఈ విషయం యగ్గటి ఈశ్వరప్ప కుమారులకు తెలిసింది. శనివారం ఉదయం కొడుకులతో ఈశ్వరప్ప సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. నకిలీ పత్రాలతో వచ్చిన భూ దొంగలకు మీరు ఏలా రిజిష్టర్ చేస్తారంటూ, సబ్ రిజిష్టర్ హాజీమియ్యాను నిలదీశారు. దీనికి కారణమైన డాక్యుమెంట్ రైటర్ మహబూబ్ బాషను నిలదీయగా, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఆదేశాల మేరకు నేను డాక్యుమెంట్ వ్రాశానని సబ్ రిజిష్టర్‌కు చెప్పాడు. ఇంతలోగా టూటౌన్ పోలీసులకు అక్కడికి చేరుకొని సబ్ రిజిష్టర్‌ను, డాక్యుమెంట్ రైటర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

**15ఏళ్ల క్రితమే ఈశ్వరప్ప మృతి చెందినట్లు నకిలీ పత్రంతో :** ఇంకా బ్రతికి ఉన్నా... భూమి యజమాని యగ్గటి ఈశ్వరప్ప 15 సంవత్సరాల క్రితం (23.06.2009) మరణించాడని, నకిలీ మరణ ధృవీకరణ పత్రాన్ని భూకబ్జాదారులు సృష్టించారు. అంతేకాదండోయ్ తాను ఒక్కడే కొడుకు అని, మరణించిన ధృవీకరణ పత్రం తీసుకున్న రోజే ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్‌ను (23.06.2009) కూడ తీసుకున్నారు. ఈ దొంగ సర్టిఫికెట్ల అన్నింటికి అధికారుల సంతకాలు, సీళ్లు ఉండడం గమనార్హం.

**రూ.30కోట్ల ఆస్తి :** బహిరంగ మార్కెట్ విలువ ఎకరాల ప్రకారంగా అమ్మితే ఆరున్నర ఎకరాల ఆస్తి రూ.30కోట్లు పలుకుతోంది. అదే ప్లాట్లు వేసి అమ్మితే దీని విలువ రూ.60కోట్లు పైమాటే. ఈ ఆస్తిపై కూటమికి చెందిన ఓ నాయకుడి కన్ను పడిందని, ఆయన సహకారంతోనే భూకబ్జాదారులు దొంగ రిజిష్టర్ చేసుకున్నారని ఆదోనిలో గుసగుసలు. ముఖ్యంగా అటు సబ్ రిజిష్టర్ ఇటు భూమి యజమాని ఈశ్వరప్ప భూ దొంగలపై, డాక్యుమెంట్ రైటర్లపై టుటౌన్‌లో ఫిర్యాదు చేశారు.

# క్రీడలు ఉల్లాసాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం చైతన్యం కలిగిస్తాయని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్‌బాష అన్నారు. నగరంలోని పీస్ ఇంటర్నల్స్‌స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌ను శనివారం క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో సత్తా చాటాలన్నారు. అప్పుడే జీవితంలో ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ నాసిర్, పత్తబాష, కిషన్, రాజశేఖర్, అశోక్, మునీర్‌బాష, సోహెయిల్, బుల్లెట్‌బాష, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషి



ఎంహెచ్పీఎస్ క్యాలండర్ను ఆవిష్కరణ చేస్తున్న గోనెగండ్ల సీఐ గంగాధర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మైనార్టీ అభివృద్ధి సంక్షేమం కోసం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నిరంతరం పాటు పడుతుందని ఆ సంఘం రాష్ట్ర సమితి మీడియా కో ఆర్డినేటర్ అహ్మద్ హుసేన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు కూటమీ ప్రభుత్వం ప్రకటించిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన ఎంహెచ్పీఎస్ క్యాలండర్లను వేరు వేరుగా గోనెగండ్ల సీఐ గంగాధర్, తహసీల్దార్ కుమారస్వామి, మజీ సర్పంచ్ రహంతుల్లాల చేతుల మీదుగా అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కుమార్, మాన్సూర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఏంఈఓ జ్యోతి



రికార్డులను పరిశీలిస్తున్న మండల విద్యాధికారిని జ్యోతి

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాఠశాలను శనివారం మండల విద్యాధికారిని జ్యోతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండ లంలోని ముడుమల,సింగవరం కొత్తకోట పాఠ శాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం అందించాలన్నారు. అనంత రం రికార్డులను పరిశీలించి, పాఠశాల విద్యా ర్థులతో మాట్లాడి విద్యాబోధనపై అరా తీశా రు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్జెక్టు ల వాటిగా ప్రణాళికతో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులకు సూచించారు. వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రతేక శ్రద్ధ చూపి వారికి అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు.

# ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు




**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలను పాములపాడులో టిడిపి యువ నాయకులు టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు కురువ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు బైరెడ్డి అభిమానులు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లోకి చేరుకొని కేక్ కట్ చేశారు అనంతరం రమేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పేదలకు అన్ని విధాలుగా ఎంపీ బైరెడ్డి శబరి అప్పుడు వైద్యురాలిగా ఇప్పుడు నాయకురాలిగా సేవలందిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో బాలేశ్వర్ రెడ్డి, వీరయ్య, లోకేష్, సుబ్బరాయుడు, కృష్ణమూర్తి, ఈశ్వర్ నాగరాజు బాలస్వామి జములయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 5 కిలోల గంజాయి పట్టివేత

– ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశా ల మేరకు డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య సాయిబాబా ఆలయం సమీపంలో తన సిబ్బందితో దాడులు నిర్వ హించి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పోలీసులు వివరాలు వెల్లడించారు. బోవెలకుంట్లకు చెందిన జింకల మద్దిలేటి, మహదేవపురానికి చెందిన బొంత శ్రీనివాసులు, అయ్యలూరుమెట్టకు చెందిన షేక్ షమీవుల్లాలు రైలు ద్వారా గంజాయి దిగుమతి చేసుకుని పట్టణంలోని పలు చోట్ల విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జింకల మద్దిలేటి పై అవనిగడ్డ, మహానంది పోలీసు స్టేషన్‌లలో గంజాయి సంబంధిత కేసులు ఉన్నట్లు తెలిపారు. గంజాయి సంబంధించి 1972 నెంబరుకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డిఎస్పీ తెలిపారు. నిందితుల అరెస్టులో చురుగ్గా వ్యవహించిన సిఐ. ఈశ్వరయ్య, స్టేషన్ సిబ్బంది ఎస్పీ,డిఎస్పీ అభినందించారు.



## కుర్ని సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే




క్యాలెండరును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా కుర్ని సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కుర్ని సోదరులందరూ ఐక్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదోని నియోజకవర్గంలో ఉన్న కుర్ని కులస్తుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ (చేనేత) ఉపాధ్యక్షులు గడిగె రామదాసు, కుర్ని సంక్షేమ సంఘం దేవస్థానం ప్రెసిడెంట్ బంధికే శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసిన డిఎస్పి రవికుమార్

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిఎస్పి బృందం**

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను ఆమె కార్యాలయంలో శనివారం డిఎస్పి రవికుమార్ బృందంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై హరి ప్రసాద్ పోలీసు బృందం పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## వందశాతం ఇంటిపన్నులు చెల్లించాలి



ఎస్సీ కాలనీలో చెత్తను శుభ్రం చేయిస్తున్న మేజర్ సర్పంచ్, కార్యదర్శి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గ్రామంలో వంద శాతం ఇంటిపన్ను, నీటి పన్ను వసుళ్ల చేయాలని గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు. శనివారం గోనెగండ్ల లోని ప్రధాన వీదులలో పెరుకుపోయిన చెత్తను గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతి కార్యదర్శి సతీష్ లు శుభ్రం చేయించారు. అనంతరం దోమలు, ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ను చల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు ఇంటి పన్ను, నీటిపన్నులను జనవరి నుంచి మార్చి లోపు వందశాతం పూర్తిచేయాలన్నారు. పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రభుత్వం ఇటీవల వ్యర్థంపై యుద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని నీటి ట్యాంక్లు శుభ్రం చేయడం, పైపులైన్ లీకేజీలను మర్మత్తు చేయడం, ఇంటింటికి వెళ్లి పరసరాల పరిశుభ్రత గురించి వివరించడం చేయాలని సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించిన ఆత్మకూరు ఆర్డీవో నాగలక్ష్మీ

**మిడుతూర్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధి లోనితలముడిపి గ్రామంలోపెట్రోల్ బంకు స్థల సేకరణ కోసం రాధా రెడ్డి అనే వ్యక్తి అప్లై చేశారుదీనిపై 65సెంట్లభూమిని తాహాసిల్దార్ శ్రీనివాసులతో ఆర్డీఓ నాగ జ్యోతి స్థలాన్ని పరిశీలించింది వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిక మార్చుకోవడానికి పర్మిషన్స్ మంజూరు చేయడానికి అధికారుల నుంచి సంబంధిత పొలం పత్రాలను పరిశీలించి నివేదికలు ఇవ్వమని ఎమ్మార్వోకు కోరారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కృష్ణుడు ఆర్ఐ జహంగీర్ భాష వీఆర్వో ఖాదర్ బాషా తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తలముడిపిలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డిఓ ఎంఆర్ఓ

## హెల్మెట్ లేనిదే వాహనం నడపరాదు-ఎస్ఐ తిమ్మారెడ్డి



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్.ఐ. తిమ్మారెడ్డి

**సి.బెలగల్ క్రైమ్ న్యూస్ :** మండలంలో శనివారం ఎస్ఐ తిమ్మారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారుల నుండి ఆర్సి,డ్రైవింగ్ లైసెన్స్, రోడ్డు పర్మిట్, సిబుక్, వంటి డాక్యుమెంట్లను తనిఖీ చేశారు. తల్లి తండ్రులు ద్విచక్ర వాహనాలను మైనర్ బాలురకు ఇచ్చి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. వాహనాలను అధిక శబ్దాలతో, ఇతరులకు ఇబ్బందికరంగా లేకుండా జాగ్రతగా వాహనాలను నడపాలని, వాహనాదారులు వాహనాలు నడిపే సమయంలో తలకు రక్షణగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ. తిమ్మారెడ్డి తెలిపారు.

## ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభం



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం ప్రారంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా పాములపాడు మండల కేంద్రంలో సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . 2019 సంవత్సరం కంటే ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలతో పాటు ఇంటర్ ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు అందించేవారని అన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన పథకం కళాశాలల్లో అమలుకు మంగళం పాడిందని. నూతనంగా అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆయన సొంత నిధులతో కళాశాలలోని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులుస్వీట్లు విద్యార్థులకుఅందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూవారంలో ఆరు రోజులు జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్నారు. సోమవారం వేడి వేడి పొంగలి, బాయిల్డ్ ఎగ్, పలావ్ విత్ ఎగ్ కర్రీ, చిక్కి ఇస్తారు. మంగళవారం రాగి జావ, చింతపండు లేదా లెమన్ రైస్ (పులిహోరా), టమోటా-దొండకాయ కర్రి, చెట్నీ లేదా బాయిల్ ఎగ్ ఇస్తారు. బుధవారం వెజిటెబుల్ రైస్, ఆలూ కూర్మ, బాయిల్డ్ ఎగ్, చిక్కి, గురువారం రాగిజావ, సాంబర్ బాత్, బాయిల్డ్ ఎగ్. శుక్రవారం రైస్, ఆకుకూర పప్పు, బాయల్డ్ ఎగ్, చిక్కి, శనివారం రాగిజావ, గ్రీన్‌లీఫ్ వెజ్ రైస్, పప్పు, చారు లేదా స్వీట్ పొంగలి అందిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల భాగ్యమ్మ, తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ నబి రసూల్, వెంకటేశ్వరరావు, మల్లికార్జున, రాజశేఖర్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## రికార్డుల్లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

- ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎలాంటి రికార్డులు, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు వాహనదారులకు ఘంటాపథంగా హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం ఆదోని డీఎస్పీ సోమన్న పర్యవేక్షణలో.. విజిబుల్ పోలీసింగ్ అలాగే వాహనాల తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక ఆస్పరి బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి బైక్‌ల్లో తిరుగుతూ, కవ్వింపులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించి, రికార్డు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆదోని డీఎస్పీ సోమన్న ఆకస్మికంగా అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఆస్పరి బైపాస్ రోడ్డు దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని పిలిపించి సర్కిల్ మూడు దిక్కులు మొత్తం కవర్ అయ్యేవిధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్‌కానిస్టేబుల్స్‌తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పెట్రోల్ బంక్ యాజమాన్యానికి డీఎస్పీ సూచనలు

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తాం..

**అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షుడు, ఎం ఎల్ సి. ఎం వి రామ చంద్రా రెడ్డి**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరిస్తామని అపుస్మా రాష్ట్ర అధ్యక్షుడు, ఎం ఎల్ సి. ఎం వి రామ చంద్రా రెడ్డి అన్నారు. శనివారం ఎం ఎల్ సి రామ చంద్రా రెడ్డి నంద్యాల లోని శ్రీ శాంతినికేతన్ స్కూల్ అధినేత సుధాకర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి రామచంద్రారెడ్డి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రమణా రెడ్డి జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి, శాంతినికేతన్ అధినేత సుధాకర్ సెక్రటరీ భాస్కర్ ట్రెజరర్ హుస్సేన్ బాషా,నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్,యూనిట్ పి ఎస్ టి లు స్థానిక కరెస్పాండంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగాలో ఎం ఎల్ సి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కు ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించుటకు ముందుంటామని తెలిపారు. శ్రీ శాంతినికేతన్ అధినేత సుధాకర్ బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంఘ సంస్కర్త కార్యక్రమాలు చేసి మహిళల అభ్యున్నతికి పాటుపడిన సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా నంద్యాలలోని మహిళా కరెస్పాండెంట్స్ ను సన్మానించుకోవడం గర్వంగా ఉందన్నారు.

### మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించింది

## తెలుగుదేశం ప్రభుత్వమే..వీరభద్ర గౌడ్

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుదే..**

**ఆలూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ఇంతవరకు ఒకటి నుండి పదవ తరగతి వరకు మాత్రమే మధ్యాహ్న భోజనం పథకాన్ని అందించేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటర్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుచేసి విద్యార్థుల గుండెల్లో నిలిచారని అన్నారు. శనివారం వారు ఆలూరు ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన మధ్యాహ్నం భోజనం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చాలా మంది సుదూర గ్రామాల నుండి వచ్చే ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయలేక ఉపవాసాలతో ఉండేవారని వారిని దృష్టిలో పెట్టుకొని సూపర్ సిక్స్ పథకాలలో లేకున్నా అమలు పరచి విద్యార్థుల మనసు దోచుకున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి వారి అభిమానాన్ని పొందారు. కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,నరసింహులు, రామాంజినేయులు,ప్రదీప్,రాధ, టీడీపి నాయకులు రాంనాథ్ యాదవ్, కిష్టప్ప,సూరి,రాము యాదవ్,అంబన్న,అంజి,కొమ్ము రామాంజి, విష్ణు,బెట్టింగ్ రాజు,హంపయ్య, సుభాన్,పంపాపతి,వెంకటేష్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్,

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి

## – లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు



ప్రతిభావంతులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, జాతీయ అంధుల సంస్థ అధ్యక్షులు అనిల్, సుబ్రహ్మణ్యం, పుష్పరాజు, జనరల్ సెక్రటరీ మహేశ్వరరెడ్డి, విజువల్లి చాలెంజ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ ఓబులేసు, వీరేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తోందన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను ఎప్పటికప్పుడు చేసుకుంటూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొనే ప్రయత్నం చేయాలని విభిన్న ప్రతిభవంతులను సూచించారు. 217సంవత్సరాల తరువాత కూడా ఫ్రాన్స్‌లో జన్మించిన లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించుకుంటున్నామని అలాంటి మహనీయ వ్యక్తులు స్ఫూర్తిగా తీసుకుని మసులుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు మనసున్న పెద్ద వాళ్ళను, కల్మషం లేని వ్యక్తులను ఒకటి లోటున్నా ఇంకొక ప్రతిభ భగవంతుడు ఖచ్చితంగా ఇస్తారని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొనే శక్తి తమలో ఉండాలని కలెక్టర్ అన్నారు. అంధత్వంతో ఉన్న వ్యక్తులకు పునాది అయిన లిపిని మర్చిపోకుండా నిరంతరాయంగా కొనసాగిస్త సామర్థ్యం కలిగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బోగస్ పెన్షన్ తీసుకుంటున్నట్లు సభ్యులు లేవనెత్తిన అంశాలపై కలెక్టర్ ప్రస్తావిస్తూ రీ వెరిఫికేషన్ నిర్వహించి అనర్హులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శారీరక వైకల్యం 40శాతం పైబడి ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో 11వేల టిడ్కో గృహాలు ఉన్నాయని విభిన్న ప్రతిభావంతులకు కింది పోర్షన్‌లో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మంత్రి బి.సి



సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంతంలో పదవ తేదిన జరిగే వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి శనివారంనాడు సమీక్ష నిర్వహించారు. కొండపేట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డితోపాటు ఆయన సతీమణి బి.సి ఇందిరమ్మ వెంకటేశ్వరస్వామి ఆలయ ఈ.ఓ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పునఃనిర్మించేందుకు గత ఏడాది పడగొట్టిన ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఇదే స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఘనంగా వైకుంఠ ఏకాదశి నిర్వహించే విషయమై సంబంధిత ఏర్పాట్లు సాధ్యాసాధ్యాల గురించి ఆలయ కమిటీ సభ్యులతో, స్థానికులతో చర్చించారు. వైకుంఠ ఏకాదశి పండగ అనంతరం నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించి మరోసారి సమీక్ష చేపట్టి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్య కృషి

## – క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో నేటి దిన పత్రిక సూర్య కృషి మరువలేనిదని రాష్ట్ర న్యాయ, మైనార్టి మంత్రిత్వ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సూర్య ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తూ వస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల గళాన్ని సూర్య వినిపిస్తుందన్నారు. నంద్యాల టీడీపీ కార్యాలయంలో శనివారం సూర్య క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఏపీయుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యామ్‌సుందర్ లాల్, ఏపీయుడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలం బాబు, ఫరూక్ తనయుడు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌తో కలిసి ఆయన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నంద్యాల బ్యూరో ఇన్‌చార్జ్ మధు బాబు ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణను పురస్కరించుకుని మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు సూర్య పత్రికను ఆదరించాలని కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎస్పీ



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కర్నూలుకు విజయానంద్ వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు పూలమొక్కను అందజేశారు.

# పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ప్రణాళికలు చేయాలి

## – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



10వ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతంపై సమీక్షిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించి పాఠశాల ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాల ర్యాంకింగ్, పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంపై సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో డీఈఓ జనార్ధన్‌రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యాస పనితీరు, టాయిలెట్లు, తాగునీటి వసతి, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీ బుక్స్, ఇమ్యూ రిజిస్టర్ తదితర చిన్నచిన్న మౌళిక సదుపాయాలపై పాఠశాలల వారిగా స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు అనుగుణంగా పాఠశాలల రేటింగ్ స్థాయిని మెరుగుపరుచుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో చిన్నచిన్న మౌళిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని వసతుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తాను ఇకపై పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో పాఠశాలల ర్యాంకింగ్‌ను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణత శాతంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చేవారం నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అంశంపై ప్రతివారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.

## మార్కెట్లో నిలకడగా..

# టమోటా ధర

బాక్స్ 400నుండి 450 రూపాయల వరకు పలుకుతున్న ధర



మార్కెట్ యార్డ్ కమిటీ కార్యదర్శి కార్నలీస్



మార్కెట్లో కొనుగోలు చేస్తున్న మార్కెట్ యార్డ్ సిబ్బంది

**పత్తికొండ టౌన్ మేజర్ న్యూస్ :** స్థానిక వ్యవసాయ మార్కెట్లో టమోట ధర నిలకడగా ఉన్నట్లు రైతులు తెలిపారు నియోజకవర్గ కేంద్రమైన వ్యవసాయ మార్కెట్ కమిటీ కు మద్దికేర తుగ్గలి పత్తికొండ ఆస్పరి దేవనకొండ తదితర ప్రాంతాల నుండి పండించిన టమోటోలు అమ్మకానికి మార్కెట్ కు తీసుకువస్తుంటారు శనివారం మార్కెట్లో టమోటా ధర నిలకడగా ఉందని రైతులు తెలిపారు మార్కెట్ వేలంలో 25 కేజీలు బాక్స్ ధర 400 రూపాయలు నుండి 450 రూపాయల వరకు ధర పలికిందని రైతులు తెలిపారు గత సంవత్సరంలో కంటే ఈ ఏడాదిలో పంటదిగుబడి వచ్చిందని, రాబడి పెరిగిందన్నారు ఈ సంవత్సరం మార్కెట్లో ధరలు స్థిరత్వంగా ఉన్నాయని తెలిపారు మార్కెట్లో వేలంపాటలో, వ్యాపారస్తులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది టమోటో సరుకును కొనుగోలు చేశారు టమోటోనాణ్యతను బట్టి ధరలు పలికాయని తెలిపారు . **టమోటో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాము .. మార్కెట్ యార్డ్ కమిటీ కార్యదర్శి కార్నలీస్ :** మార్కెట్లో టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి కార్నలీస్ తెలిపారు శనివారం మార్కెట్కు 1200 క్వింటాలు టమోటో సరుకు వచ్చిందన్నారు నాణ్యతను బట్టి సరుకును కొనుగోలు చేసినట్లు తెలిపారు బాక్స్ 400 నుండి 450 రూపాయల వరకు పలికిందని తెలిపారు కొనుగోలు చేసిన సరుకును రైతు బజార్లకు పంపినట్లు ఆయన తెలిపారు మార్కెట్లో టమోటోకు గిట్టుబాటు ధర పలికిందన్నారు.

# నోట్ పుస్తకాలతో మంత్రి బి.సి దంపతులను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు



**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దంపతులను బనగానపల్లె ఆర్యవైశ్య ప్రముఖులు నోట్ పుస్తకాలతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. పూలదండలు, బొకేలను తీసుకురావద్దన్న సూచనల మేరకు నోట్ పుస్తకాలతో వారిని కలిశారు. అలాగే ఆదాని సిమెంట్ సంస్థ ప్రతినిధులు పంచాయితీరాజ్ శాఖ ఈ.ఈ , డి.ఈ , ఎ.ఈ.ఎస్ తదితర ఉన్నతాధికారులు మంత్రి బి.సిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

# మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన సి.ఐ, ఎస్.ఐ



పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టు బడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కోవెలకుంట్ల సి.ఐ, ఎస్.ఐలు సంజామల ఎస్.ఐ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.